# న్యూ ఢిల్లీ లో ఐదవ US-భారత్ సైబర్ డైలాగ్ నిర్వహించిన యునైటెడ్ స్టేట్స్ మరియు భారత ప్రభుత్వములు

సెప్టెంబర్ 30, 2016

US-భారత్ సైబర్ డైలాగ్ రెండు దేశాల మధ్య ముఖ్యమైన ద్వైపాక్షిక మరియు విశ్వ సంబంధమైన అంశాలపై విస్తృతమైన మరియు దీర్ఘకాల సహకారాన్ని ప్రతిబింబిస్తుంది. భారత్-US సైబర్ బంధం ఫ్రేమ్ వర్క్ ను అమలు చేయటానికి, ముఖ్యంగా అంతర్జాతీయ సైబర్ విధానాలను చర్చించటం మరియు అభిప్రాయాలు పంచుకోవటం, జాతీయ సైబర్ వ్యూహాలను పోల్చి చూడడం, సైబర్ నేరాలను ఎదుర్కోవటానికి మన ప్రయత్నాలను పెంచటం, సామర్థ్య నిర్మాణం మరియు R&D అభివృద్ధి, ఆ విధంగా సైబర్ భద్రతా మరియు డిజిటల్ ఎకానమీ ని అభివృద్ధి చేయుట వంటి అంశాల కొరకు, ఈ సైబర్ డైలాగ్ వేదికగా పని చేస్తుంది.

US-భారత్ సైబర్ డైలాగ్ సైబర్ అంశాల లోని అనేక విషయాలలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసింది మరియు US-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కూడా ఈ క్రింది అంశాల ద్వారా పటిష్టం చేసింది:

- సైబర్ బెదిరింపులు మరియు పరస్పర ప్రయోజనం కలిగిన అంశాలపై సమాచారం అందించుకోవటం, మరియు సాధ్యమైన సహకార చర్యలపై చర్చించటం;
- చట్టం అమలు పై మరియు సైబర్ నేరాల విషయాలలో ద్వైపాక్షిక సహకారాన్ని అభివృద్ధి చేయటం;

- తగిన సబ్-గ్రూప్స్ ఏర్పాటు తో సహ్, సహకారాని కై సరి అయిన యంత్రాంగాన్ని తయారు చేయటం;
- అంతర్జాతీయ సైబర్ వేదికలలో ఇరువురికి  సాధారణమైన లక్ష్యాలను ధ్రువ పరచటం, ముఖ్యంగా సైబర్ స్పేస్ లో దేశ విధానానిపై అంతర్జాతీయ చట్ట అనువర్తనం, బాధ్యతాయుత దేశ విధానం లోని నిబంధనలను ధ్రువ పరచటం మరియు ఆచరణాత్మక విశ్వాస-నిర్మాణ చర్యల అభివృద్ధి
- పలువురు వాటాదారులు నిర్వహించే ఇంటర్నెట్ పాలనతో పెంచబడే నిష్కాపట్యత మరియు ఇంటర్ అపరాబిలిటి సంరక్షణకు మద్దతును నిర్ధారించడం
- సైబర్ భద్రతకు సంబంధించిన పరిక్షలు మరియు స్థాయిలతో సహ్, సైబర్ సామర్థ్య-నిర్మాణ ప్రయత్నాలను సమన్వయము చేయటం

వరుసలో ఐదవ సారి జరిగిన ఈ హోల్-ఆఫ్-గవర్నమెంట్ సైబర్ డైలాగ్ కు US నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సీనియర్ డైరెక్టర్ ఫర్ సైబర్ పాలసీ సమీర్ జైన్ మరియు విదేశాంగ శాఖ లో పాలసీ ప్లానింగ్ మరియు గ్లోబల్ సైబర్ ఇష్యూస్ జాయింట్ సెక్రటరీ సంతోష్ ఝా నేతృత్వం వహించారు.  డిపార్టుమెంటు ఆఫ్ స్టేట్ కోఆర్డినేటర్ ఫర్ సైబర్ ఇష్యూస్ క్రిస్టోఫర్ పెయింటర్ మరియు నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ లో జాయింట్ సెక్రటరీ శ్రీ అభిమన్యు ఘోష్ ఈ డైలాగ్ కు సహాధ్యక్షత వహించారు.  US గవర్నమెంట్ దేలిగేషన్ లో స్టేట్, హోమేలాండ్ సెక్యూరిటీ మరియు కామర్స్ డిపార్టుమెంటుల నుండి మరియు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ప్రతినిధులు వున్నారు.  భారత ప్రభుత్వము నుండి విదేశాంగ మంత్రాలయం, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్

టెక్నాలజీ, మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్, మినిస్ట్రీ అఫ్ హోం అఫైర్స్, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం, నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్ సెంటర్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ మరియు డిఫెన్సు రీసెర్చ్ & డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రెండు దేశాలు తదుపరి విడత సైబర్ డైలాగ్ ను వాషింగ్టన్ లో 2017 లో నిర్వహించాలని నిర్ణయించారు.

న్యూ ఢిల్లీ
సెప్టెంబర్ 30, 2016